# ఆదికాండము 35 వ అధ్యాయము

## బేతేలునకు వెళ్లి బలిపీఠమును కట్టుమని యాకోబుతో-దేవుడు

దేవుడు యాకోబుతో-నీవు లేచి బేతేలునకు వెళ్లి అక్కడ నివసించి, నీ సహోదరుడైన ఏశావు ఎదుట నుండి నీవు పారిపోయినప్పుడు
నీకు కనబడిన దేవునికి అక్కడ బలిపీఠమును కట్టుమని చెప్పగా 2 యాకోబు తన యింటివారితోను తనయొద్ద నున్నవారందరితోను
3 -మీ యొద్దనున్న అన్యదేవతలను పారవేసి మిమ్మును మీరుశుచిపరచుకొని మీ వస్త్రములను మార్చుకొనుడి.మనము లేచి బేతేలునకు
వెళ్లుదము; నా శ్రమ దినమున నా కుత్తరమిచ్చి నేను వెళ్లిన మార్గమున నాకు తోడైయుండిన దేవునికి బలిపీఠమును అక్కడ కట్టెదనని
చెప్పెను 4 వారు తమ యొద్దనున్న అన్యదేవతలన్నిటిని తమ చెవులనున్న పోగులను యాకోబునకు అప్పగింపగా యాకోబు షెకెము
దగ్గరనున్న మస్తకి వృక్షము క్రింద వాటిని దాచిపెట్టెను. 5 వారు ప్రయాణమై పోయినప్పుడు, దేవుని భయము వారి చుట్టున్న పట్టణముల
మీద నుండెను గనుక వారు యాకోబు కుమారులను తరుమలేదు.

**Chapter 35** ***God commands Jacob to go to Beth-el, He puts away idols from his family***. 35:1 And God said unto Jacob, Arise, go up to Bethel, and dwell there: and make there an altar unto God, that appeared unto thee when thou fleddest from the face of Esau thy brother. 35:2 Then Jacob said unto his household, and to all that *were* with him, Put away the strange gods that *are* among you, and be clean, and change your garments: 35:3 And let us arise, and go up to Bethel; and I will make there an altar unto God, who answered me in the day of my distress, and was with me in the way which I went. 35:4 And they gave unto Jacob all the strange gods which *were* in their hand, and *all their* earrings which *were* in their ears; and Jacob hid them under the oak which *was* by Shechem. 35:5 And they journeyed: and the terror of God was upon the cities that *were* round about them, and they did not pursue after the sons of Jacob.

## తనతో దేవుడు మాటలాడినచోట యాకోబు కట్టించిన స్తంభము,

6 యాకోబును అతనితో నున్న జనులందరును కనానులో లూజుకు, అనగా బేతేలునకు వచ్చిరి. 7 అతడు తన సహోదరుని
యెదుట నుండి పారిపోయినప్పుడు దేవుడక్కడ అతనికి ప్రత్యక్షమాయెను గనుక అక్కడ బలిపీఠమును కట్టి ఆ చోటికి ఏల్ బేతేలను
(బేతేలు దేవుడు) పేరు పెట్టిరి. 8 రిబ్కా దాదియైన దెబోరా చనిపోయి బేతేలునకు దిగువనున్న సింధూరవృక్షము క్రింద పాతిపెట్టబడెను,
దానికి అల్లోను బాకూత్ (ఏడ్పు చెట్టు) అను పేరు పెట్టబడెను. 9 యాకోబు పద్దనరామునుండి వచ్చుచుండగా దేవుడు తిరిగి అతనికి
ప్రత్యక్షమై అతనినాశీర్వదించెను. 10 అప్పుడు దేవుడు అతనితో- నీ పేరు యాకోబు; ఇకమీదట నీ పేరు యాకోబు అనబడదు; నీపేరు
ఇశ్రాయేలు అని చెప్పి అతనికి ఇశ్రాయేలు అను పేరు పెట్టెను. 11 మరియు దేవుడు-నేను సర్వశక్తిగల దేవుడను; నీవు ఫలించి అభివృద్ధి
పొందుము. జనమును జనముల సమూహమును నీవలన కలుగును;రాజులును నీ గర్భవాసమున పుట్టెదరు. 12 నేను అబ్రాహామునకును
ఇస్సాకునకును ఇచ్చిన దేశము నీకిచ్చెదను; నీ తరువాత నీ సంతానమునకు ఈ దేశము నిచ్చెదనని అతనితో చెప్పెను. 13 దేవుడు
అతనితో మాటలాడిన స్థలమునుండి పరమునకు వెళ్లెను. 14 ఆయన తనతో మాటలాడినచోట యాకోబు ఒక స్తంభము, అనగా రాతి
స్తంభము కట్టించి దానిమీద పానార్పణము చేసి నూనెయు దానిమీద పోసెను. 15 తనతో దేవుడు మాటలాడిన చోటికి యాకోబు బేతే
లను పేరు పెట్టెను. వారు బేతేలునుండి ప్రయాణమై పోయిరి.

***Jacob builds an altar, Death of Deborah, God blesses Jacob.*** 35:6 So Jacob came to Luz, which *is* in the land of Canaan, that *is,* Bethel, he and all the people that *were* with him. 35:7 And he built there an altar, and called the place El-beth-el: because there God appeared unto him, when he fled from the face of his brother. 35:8 But Deborah Rebekah's nurse died, and she was buried beneath Bethel under an oak: and the name of it was called Allon-bachuth. 35:9 And God appeared unto Jacob again, when he came out of Padan-aram, and blessed him. 35:10 And God said unto him, Thy name *is* Jacob: thy name shall not be called any more Jacob, but Israel shall be thy name: and he called his name Israel. 35:11 And God said unto him, I *am* God Almighty: be fruitful and multiply; a nation and a company of nations shall be of thee, and kings shall come out of thy loins; 35:12 And the land which I gave Abraham and Isaac, to thee I will give it, and to thy seed after thee will I give the land. 35:13 And God went up from him in the place where he talked with him. 35:14 And Jacob set up a pillar in the place where he talked with him, *even* a pillar of stone: and he poured a drink offering thereon, and he poured oil thereon. 35:15 And Jacob called the name of the place where God spake with him, Bethel.

## బెన్యామీను జననము - రాహేలు మృతి

16 ఎఫ్రాతాకు వెళ్లు మార్గములో మరికొంత దూరము ఉన్నప్పుడు రాహేలు ప్రసవించు ప్రసవవేదనతో ప్రయాస పడెను.
17 ఆమె ప్రసవము వలన ప్రయాసపడుచున్నప్పుడు మంత్రసాని ఆమెతో-భయపడకుము; ఇదియు నీకు కుమారుడగునని చెప్పెను.
18 ఆమె మృతిబొందెను; ప్రాణము పోవుచుండగా ఆమె-అతని పేరు బెనోని (నా దుఃఖ పుత్రుడు) అనెను; అతని తండ్రి అతనికి బెన్యా

మీను (కుడి చేతి పుత్రుడు) అను పేరు పెట్టెను. 19 అట్లు రాహేలు మృతిబొంది బెత్లేహేమను ఎఫ్రాతా మార్గమున పాతి పెట్టబడెను.
20 యాకోబు ఆమె సమాధిమీద ఒక స్తంభము కట్టించెను. అది నేటి వరకు రాహేలు సమాధి స్తంభము.

***Death of Rachel.*** 35:16 And they journeyed from Bethel; and there was but a little way to come to Ephrath: and Rachel
travailed, and she had hard labour. 35:17 And it came to pass, when she was in hard labour, that the midwife said unto her, Fear
not; thou shalt have this son also. 35:18 And it came to pass, as her soul was in departing, (for she died) that she called his name
Ben-oni: but his father called him Benjamin. 35:19 And Rachel died, and was buried in the way to Ephrath, which *is* Bethlehem.
35:20 And Jacob set a pillar upon her grave: that *is* the pillar of Rachel's grave unto this day.

## రూబేను తన తండ్రి ఉపపత్నితో

21 ఇశ్రాయేలు ప్రయాణమైపోయి మిగ్దల్ ఏదెరు కవతల తన గుడారము వేసెను. 22 ఇశ్రాయేలు ఆ దేశములో నివసించు
చున్నప్పుడు రూబేను వెళ్లి తన తండ్రి ఉపపత్నియైన బిల్హాతో శయనించెను; ఆ సంగతి ఇశ్రాయేలునకు వినబడెను. 23 యాకోబు
కుమారులు పన్నెండుగురు. యాకోబు 23 జ్యేష్ఠ కుమారుడగు రూబేను, షిమ్యోను, లేవి, యూదా, ఇశ్శాఖారు, జెబూలూను; వీరు లేయా
కుమారులు. 24 రాహేలు కుమారులు యోసేపు, బెన్యామీను. రాహేలు దాసియైన బిల్హా కుమారులు దాను, నఫ్తాలి. 25 లేయా దాసి
యైన జిల్పా కుమారులు గాదు, ఆషేరు 26 వీరు పద్దనరాములో యాకోబునకు పుట్టిన కుమారులు. 27 అబ్రాహామును ఇస్సాకును
పరదేశులైయుండి మమ్రేలో కిర్యతర్బాకు తన తండ్రియైన ఇస్సాకు నొద్దకు యాకోబు వచ్చెను. అదే హెబ్రోను. 28 ఇస్సాకు బ్రదికిన
దినములు నూట ఎనుబది సంవత్సరములు. 29 కాలము నిండిన వృద్ధుడై ప్రాణము విడిచి మృతిబొంది తన పితరుల యొద్దకు చేర్చబ
డెను. అతని కుమారులైన ఏశావు యాకోబులు అతని పాతిపెట్టిరి.

***Reuben's crime, The death of Isaac.*** 35:21 And Israel journeyed, and spread his tent beyond the tower of Edar.
35:22 And it came to pass, when Israel dwelt in that land, that Reuben went and lay with Bilhah his father's concubine: and Israel
heard *it.* Now the sons of Jacob were twelve: 35:23 The sons of Leah; Reuben, Jacob's firstborn, and Simeon, and Levi, and
Judah, and Issachar, and Zebulun: 35:24 The sons of Rachel; Joseph, and Benjamin: 35:25 And the sons of Bilhah, Rachel's
handmaid; Dan, and Naphtali: 35:26 And the sons of Zilpah, Leah's handmaid; Gad, and Asher: these *are* the sons of Jacob,
which were born to him in Padan-aram. 35:27 And Jacob came unto Isaac his father unto Mamre, unto the city of Arbah, which *is*
Hebron, where Abraham and Isaac sojourned. 35:28 And the days of Isaac were an hundred and fourscore years. 35:29 And Isaac
gave up the ghost, and died, and was gathered unto his people, *being* old and full of days: and his sons Esau and Jacob buried
him.